ఆంధ్రపత్రిక దినపత్రిక చందా రేట్లు

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

10-6-1975

THE ANDHRAPATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 69
పుటలు : 4
వెల : 25 పైసలు

స్థానిక ముడిసరుకులు ఆధారంగా ఏర్పడే పరిశ్రమలకు ప్రోత్సాహం: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9 : స్థానికంగా వ్యవసాయ ముడిసరుకు ఆధారంగా నెలకొల్పగల పరిశ్రమల స్థాపనను రాష్ట్ర పరిశ్రమల శాఖాధికారులు ఎక్కువగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ కోరారు.

జూబ్లీ హాలులో నేడు ప్రారంభమైన రాష్ట్ర పరిశ్రమలశాఖ అధికారుల రెండురోజుల సమావేశంలో ప్రసంగిస్తూ కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలోనూ, నాగార్జున సాగర్, కె. సి. కాల్వ ప్రాంతాలలోనూ పరిశ్రమలు పెట్టాలని రైతులు చాలా మంది ఉత్సాహం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

స్థానిక వనరులు ప్రాతిపదికగా ప్రారంభించ పోయిన్న పరిశ్రమలను స్థాపించేటట్లు ముఖ్యంగా వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పేట్లు వారిని ప్రోత్సహించాలని ముఖ్య మంత్రి కోరారు. ఈ సందర్భంలోనే పరిశ్రమల వికేంద్రీకరణను మరువరాదని కూడా ఆయన చెప్పారు.

ఒకవైపున గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి పథకాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి క్రింద చేపడుతున్న పథకాలు, స్వయం ఉపాధికల్పన పథకాలు, మరొక వైపున పారిశ్రామికీకరణకు గూర్చి విస్తృత ప్రచార కార్యక్రమం అమలు అవుతున్నాయేగాని వాటివలన ఆ యా ప్రాంతాలు పొందుతున్న లాభ నష్టాలేమిటో నాటి అమలులో ఎదురవుతున్న ఇబ్బందు లేమిటో తెలుసుకునే ప్రయత్నం జరగటంలేదని, ఆ రకమైన సమీక్ష తరచుగా జరుపుతూ లోపాలను సరిదిద్దుకుపోతేనే సమగ్రమైన అభివృద్ధి సాధ్యపడుతుందని శ్రీ వెంగళరావు అన్నారు.

పరిశ్రమలకు బ్యాంకులనుంచి ఋణ సహాయం సక్రమంగా లభించటంలేదనే విమర్శ—ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌పై ఇటువంటి ఫిర్యాదు వున్నదని— ఇదే విధంగా విద్యుత్ సరఫరాను గూర్చి కూడ విమర్శ తరచుగా వింటున్నామని, త్వరలోనే ఆయా సంస్థల ప్రతినిధులలో రాష్ట్ర స్థాయిలో సమావేశాలు జరిపి వాటిని పరిష్కరించగల

మని ముఖ్యమంత్రి చెప్పారు.

శీఘ్రంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి జరగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఆసక్తితో ... అందువలననే ఈ ఏడాదికి బడ్జెట్ కేటాయింపుతోబాటు అదనంగా నాలుగున్నర కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులనుంచి కేటాయించామని ఆయన పేర్కొన్నారు.

శ్రీకాకుళం గోదావరిజిల్లాలలో ఉప్పు, జీడిమామిడి, కొబ్బరిపీచు ఆధారంగా పెట్టగల పరిశ్రమలు ఎన్నో వున్నవని వాటిని బాగా ప్రోత్సహించడానికి పథకాలు వేయాలని ఆయన కోరారు.

ప్రారంభసభలో పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ స్వాగతం చెప్పారు. శ్రీ కేశవరావు (పరిశ్రమల శాఖ) వందన సమర్పణ చేశారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ... కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ...



ప్రధానిపై ఎన్నికల కేసు తీర్పు : 12 వ తేదీన

అలహాబాదు, జూన్ 9 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికపై వచ్చిన కేసు తీర్పు ఈ నెల 12న అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సిన్హా చెప్పుతారని రిజిస్ట్రారు శ్రీ వి. సి. ... ప్రకటించారు.

—o:o—

విగ్రహాలు, శిల్పాల తయారీ శిక్షణ కేంద్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9: రాతితో దైవ విగ్రహాలు దేవాలయశిల్పాలు నిర్మాణంలో శిక్షణ నివ్వడానికి త్వరలో ఒక శిల్ప శాస్త్ర సంస్థను నెలకొల్పాలని రాష్ట్ర దేవాదాయ శాఖ సంకల్పించింది.

ఇందుకోసరం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అనుమతి ... 50 వేలు మంజూరు చేయడం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన శిల్పి శ్రీ గణపతి స్థపతి యీ సంస్థకు డైరెక్టర్‌గా నియమింపబడనున్నారు.

దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ కె. పురుషోత్తమనాయుడు ఎ. ఎస్. ఎస్. విలేఖరితో మాట్లాడుతూ పశ్చిమ దేశాలలో దైవ విగ్రహాలు, దేవాలయ చెక్కడాలకు మంచి గిరాకీ వుందని శిల్ప శాస్త్రానుసారం చెక్కబడిన విగ్రహాలు దొరకక పశ్చిమ దేశాలు దొంగిలించబడిన విగ్రహాలను కొనుగోలు ...

గుజరాత్‌లో 11న రెండవ ఘట్టం పోలింగ్: 387 మంది పోటీ

అహమ్మదాబాద్, జూన్ 9: గుజరాత్ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో రెండవ దఫా పోలింగ్ జూన్ 11న జరుగనున్నందున నేటితో ప్రచార కార్యక్రమం లాంఛనంగా ఆగిపోయింది. మొత్తం శాసనసభలోని 182 స్థానాలలోనూ రెండవ దఫా పోలింగ్‌లో 86 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.

నిన్న జరిగిన పోలింగ్‌లో 95 నియోజకవర్గాలలో వోటర్లు వోట్లు వేశారు. వాటి ఫలితాలు వచ్చే గురువారం తెలుస్తాయి. జనతా ఫ్రంట్ అభ్యర్థిస్వతంత్రంగా సిగన్‌గన్ నియోజకవర్గంలో ఎన్నికవాయిదా పడింది.

జూన్ 11న 86 నియోజకవర్గాలలో జరిగే పోలింగ్‌లో మొత్తం 387 మంది అభ్యర్థులు పోటీ చేయుచున్నారు. ఈ 86 నియోజకవర్గాలలోనూ భరూచ్ నియోజకవర్గం అన్నింటికంటే పెద్దది. 92202 వోటర్లున్నారు ... నియోజకవర్గంలో సుబరాల్ ప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ మహాదేవ్‌సింగ్ సొలాంకి పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు పార్టీ 86 నియోజకవర్గాలలోనూ అభ్యర్థులను నిలబెట్టింది.

జనతా ఫ్రంట్ ఐకమత్యంగా 84 నియోజక వర్గాలలోనూ, కిసాన్ మజ్దూర్ లోక్‌పక్ష పార్టీ 60 నియోజక వర్గాలలోనూ పోటీ చేస్తున్నవి. జనతా ఫ్రంట్ బలపరిచే 84 స్థానాలలో సంస్థా కాంగ్రెసు 52, జనసంఘం 14, భారతీయ లోక్‌దళ్ 6, నేషనల్ లేబర్ పార్టీ—1 సోషలిస్టు పార్టీ 2, స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

బుధవారం పోలింగ్ జరిగే నియోజకవర్గాలలో పోటీచేసే ప్రముఖులలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫతేసింగ్‌రావు గైక్వాడ్ బరోడా మాజీ మేయరు శ్రీ ఠకోర్‌భాయ్ పటేల్ వున్నారు.

పశ్చిమ జర్మనీలో రైలు ప్రమాదంలో 32 మంది మృతి

వార్జ్‌బర్గ్ (పశ్చిమ జర్మని), జూన్ 9 : నిన్నరాత్రి ఈ పట్టణానికి సమీపంలో రెండు ప్యాసింజరు రైళ్లు ఒకదానితో ఒకటి ... కనీసం 32 మంది మరణించారని, 86 మందికి పైగా గాయపడ్డారని పోలీసులు చెప్పారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారికోసం శిధిలాలను ఇంకా గాలించడం జరుగుతోంది.

జమ్ము కాశ్మీర్‌లో కాంగెసు రద్దుకు వ్యతిరేకత: పి.సి.సి.లో ఏకగ్రీవ అభిప్రాయం

శ్రీనగర్, జూన్ 9 : జమ్ము, కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెసు, రాష్ట్రంలో ఆ పార్టీ రద్దు కావటానికి తీవ్ర వ్యతిరేకతని దాదాపు ఏకగ్రీవంగా వ్యక్తం చేయుచున్న పి. సి. సి. కి చెందిన వర్గం ఒకటి తెలియ చేసింది.

కర్నాటకలో రాజకీయ పరిస్థితి: పి. వి. మదింపు

విచక్షణా రహితంగా పలుచోట్ల అరెస్టులు

రాష్ట్ర పౌరహక్కుల రక్షణసంఘం ఆరోపణ

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 9 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 105.8 (ఫారన్‌హీట్) డిగ్రీలు.

నేడే రిజర్వుబ్యాంక్ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

ప్రకాశం జిల్లా గ్రామంలో ఆలయ ఆస్తి దుర్వినియోగం

మేనేజింగ్ ట్రస్టీకి మూడు నెలలు శిక్ష

తెనాలిలో ఘోర అగ్నిప్రమాదం: 150 ఇళ్లు దగ్ధం

అన్నా డి. ఎం. కె. సభలో బాష్పవాయువు ప్రయోగం

ఒరిస్సాలో ఆకలిచావులు: బిజు పట్నాయక్ ఆరోపణ

హైదరాబాదులో రాజబాబు సినీ లేబొరేటరీస్



రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో పెద్దఎత్తున కాఫీ తోటల పెంపకం

ఎక్సైజ్ అధికార్లపై ఇద్దరు భూస్వాముల ముఠాదాడి

జూన్, జులై నెలలకు చక్కెరకోటా పెంపు

అనేక దేశాలకన్నా మనదేశంలో పరిస్థితి మెరుగు: తెనాలి సభలో కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య వివరణ

మహిళల వస్తు ప్రదర్శన

హయగ్రీవాచారి ప్రసంగం

సోమాలియాలో రష్యా రాకెట్ స్థావరం?

పటమటలో 24 ఇళ్లు దగ్ధం

తమిళనాడు విద్యార్థుల ఆందోళన

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. జ్యేష్ఠ శు. పాడ్యమి :
1975 వ సం. జూన్ 10, మంగళవారం
సూం: శు. పాడ్యమి: రా. 10.59, మృగశిర: రా. 9.11, వర్జ్యం: తె.5.14 మొదలు—
1975 వ సం. జూన్ 11, బుధవారం
బుధ: జ్యేష్ఠ శు.విదియ: రా. 9.13 ఆర్ద్ర: రా. 8.13, శే. వర్జ్యం: ఉ. 6.46 వరకు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తనమనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. జ్యేష్ఠ శు. పాడ్యమి :
మంగళవారం

ఎరువుల మిగులు

భారతదేశంలో అత్యధిక సంఖ్యాకులు వ్యవసాయం చేసుకునే బ్రతుకుతున్నప్పటికీ ఇక్కడ వ్యవసాయం ఉత్పత్తి ఎన్నో దేశాల వాటితో పోలిస్తే చాలా తక్కువగా ఉంటోంది. ఎరువుల వాడకం తగినంతగా లేక పోవటం దీనికొక కారణం అని నిపుణులు అంటారు. ఎరువుల వాడకం దేశం ఆర్థికపరిస్థితిమీద ఆధారపడి ఉంటుంది. రసాయనిక ఎరువుల ఉత్పత్తి ఎక్కువగా ఉండాలంటే దానికి తగిన రసాయనిక పరిశ్రమ ఉండాలి. ఏవిధంగా చూసినా భారత దేశంలో ఈ పరిశ్రమ చాలా వెనుకబడి ఉంది. పెట్రోలు ధరలు బాగా పెరిగిపోయిన తరువాత రసాయనాల ఉత్పత్తి పెరిగే అవకాశాలు తగ్గి పోతున్నాయి. భారతదేశంలో నేడు చెలామణిలో ఉన్న వెలలు రైతులు ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేట్లు లేవు. రైతులు పంట విలువతో ఎరువులని కొనటానికి కష్టపడుతున్నారంటే అతిశయోక్తి కాదు. పెట్రోలు ధరలు ఇప్పటి స్థాయిలో ఉన్నంతకాలం పెట్రోలు ద్వారా తయారయ్యే ఎరువుల ధరలు ఎలాగతగ్గగలవో ఊహించటం కష్టం. చైనాలో భారతదేశంకన్నా కనీసం పది పదిహేనురెట్లు ఎక్కువ ఎరువులు తయారుఅవుతున్నాయని తెలుస్తోంది. ఆహారధాన్యాన్ని దిగుమతి చేసుకున్నట్లే భారతదేశం ఎరువులనికూడా దిగుమతి చేసుకుంటుం దన్న వాదానికి ఇప్పుడు పెద్ద అడ్డంకి ఒకటి వచ్చింది. ఎరువుల విషయంలో దేశం 12నుంచి 15 శాతం దాకా మిగులులో ఉందని మద్రాసు ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ డైరెక్టరు ఒకరు ఇటీవలే వెల్లడించారు. ధరలో మూడవ వంతు కేంద్రప్రభుత్వం పన్నులు ఉంటాయనీ, ఎరువులమీద రైతులు తీసుకునే అప్పులకి 18 శాతం వడ్డీ వసూలు చెయ్యబడుతోందనీ, ఎరువుల వెలలు రెండున్నరరెట్లు పెరగటానికి ఇది కొంత కారణం కావచ్చు అని ఆయన అన్నారు. 18 శాతం వడ్డీని 12 శాతానికి తగ్గించాలని ఆయన సూచించారు. ఇటువంటి తగ్గింపు వ్యవసాయం చేసుకునేవారికి కొంత తెరిపి కలిగించవచ్చు కాని అధికారంలో ఉన్నవారు ఇంకా లోతుగా ఆలోచించి చూడటం మంచిది. ఎరువులని పెట్రోలుద్వారా మాత్రమే తయారు చెయ్యాలను కుంటే ఎన్నో ఇబ్బందులువస్తాయి. గాలిలోని నత్రజనిని ఇతరవిధాల ద్వారా వేరుచేసిఅమోనియాఉత్పత్తి సాధ్యమవుతుందేమో శాస్త్రజ్ఞులు పరిశీలించి చూడాలి. పెట్టుబడికి నష్టంలేని చిన్నఎరువుల కర్మాగారాల నిర్మాణం కోసం కూడా ప్రయత్నించాలి.

పేదరికంనిర్మూలనకుప్రపంచ బ్యాంకుచే బృహత్పథకం

వాషింగ్టన్, జూన్ 9 : ప్రపంచంలో పేద ప్రజలకు సహాయపడేందుకుగాను, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి పథకాలకు ప్రపంచ బ్యాంకు వచ్చే ఐదు ఏళ్లలో 700 కోట్ల డాలర్లు ఖర్చు చేయుటానికి తలపెట్టింది.

'పేదరికంపై పోరాటం' అనే పేరిట [illegible] 425 పుటల [illegible] నివేదికను ప్రపంచ బ్యాంకు ప్రచురించింది.

సాలీనా 50 డాలర్లు అంతకు లోపు రాబడి గల పేద ప్రజలు 80 కోట్ల మంది ఉన్నారని, వారి దృష్టిలో పెట్టుకొనే వ్యవసాయాభివృద్ధి పథకాలు రూపొందించబడతాయని ఈ నివేదికలో తెలియజేశారు.

ఈ 80 కోట్ల మంది ప్రజల జీవితం అతి దుర్భరంగా ఉన్నదని, ఈ పరిస్థితి మానవ నాగరికతకు అవమానకరమని ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు రాబర్ట్ మెక్‌నమారా నివేదికకు వ్రాసిన ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు.

అయినా బ్యాంకు కృషి ప్రపంచంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించగలదన్నారు.

చిన్న కమతాలను అభివృద్ధి చేసి ఎక్కువ రాబడిని పెంచటం అవసరమని ఈ విధంగా చేయడంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని నివేదికలో తెలియజేశారు.

పెద్ద భూఖండాల ద్వారా కంటే, చిన్న కమతాలద్వారానే రాబడి హెచ్చుగా ఉంటుందని, చిన్న కమతాలున్న చిన్న రైతులకు ఎరువుల వంటి సదుపాయాలు కలిగిస్తే ఎక్కువ [illegible] ఎక్కువ దిగుబడి సాధించగలరని ఈ నివేదికలో తెలిపారు.

గ్రామీణ పేదల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి భూసంస్కరణలు అవసరమని, ఇలాంటి సంస్కరణలను ప్రపంచ బ్యాంకు గట్టిగా బలపరు స్తుందని పేర్కొన్నారు.

—:o:—

లక్ష్మీ కంబైన్స్ అధినేత జయదేవ్ మృతి

విజయవాడ, జూన్ 9 : లక్ష్మీ కంబైన్స్ ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ సంస్థ అధినేత శ్రీ కానూరు జయదేవ్ నేటి సాయంకాలం 6—45 గంటలకు మద్రాసులోని విల్లింగ్టన్ ఆసుపత్రిలో గుండెపోటు వల్ల హఠాత్తుగా మరణించారు. ఆయన వయస్సు 40 సంవత్సరాలు. ఆయన పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ సోదరుడు, ఆంధ్రజ్యోతి డైరెక్టర్లలో ఒకరు.

శ్రీ జయదేవ్ భౌతికకాయాన్ని రేపు విజయవాడకు తీసుకువస్తారు.

మా ఊరి సమస్య

మొండూరు సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

ఇక్కడ భూమి సారవంతమయినదే కాని వానలు, నీటి వసతి లేక కొన్నిసంవత్సరాలుగా ఇక్కడ పంటలు లేవు.

రింగవరపు సత్యనారాయణమూర్తి, కేవి బలుసు రాఘవయ్య, మొండూరు పోస్ట్, ఏలూరు తాలూకా, ప. గో. జి.

వేములవాడ కొరత

వేములవాడ సుప్రసిద్ధమైన స్థలం. జనాభా (15) వేలు. ఇక్కడ ఒక గ్రంథాలయం కూడా లేదు.

వట్నం వెంకటేశం, వేములవాడ, కరీంనగర్ జిల్లా.

బుడంపాడు చెరువు

(50) ఎకరాల మంచినీటి చెరువు ఉంది. వేసవిలో అందులో నీరు ఉండవు.

మండూరి హరిబాబు, బుడంపాడుపోస్ట్, గుం. జి.

బసవరాజు ఉద్బోధ

(3 వ పేజీ తరువాయి)

సి. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వెంకటరామయ్య, శ్రీ ప్రగడకోటయ్య, శ్రీమతి లక్ష్మీ రఘురాం, శ్రీ తులాబందుల నాగేశ్వరరావు ఉన్నారు.

శ్రీ గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ చంద్రయ్య కొంతసేపు సభచూసి వెళ్లారు. శ్రీ మద్ది సుదర్శనం వెనిగళ్ల సత్యనారాయణ, [illegible] నాగేశ్వరరావు, జిల్లాపరిషత్ అధ్యక్షుడు [illegible], ఎద్దనపాటి వెంకటరావు [illegible], జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ [illegible] విశ్వేశ్వరరావు, భవనం [illegible] శ్రీ గోలి వీరాంజనేయులు, శ్రీ పి. దశరథరామయ్యహాజరైనారు.

కన్యకా పరమేశ్వరీ సంస్థల నిర్వహణ: ప్రభుత్వ ప్రమేయం ఉండదని ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9 : రాష్ట్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాలు, ధర్మసంస్థల నిర్వహణలో రాష్ట్రప్రభుత్వం ఏనాటికి ప్రమేయం కలిగించుకోదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు [illegible] అన్నారు.

హైదరాబాదులో [illegible] ప్రాంగణంలో కన్యకాపరమేశ్వరి దేవాలయాలు, ధర్మసంస్థల మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ, కన్యకాపరమేశ్వరి దేవాలయాల నిర్వహణ ధర్మకర్తలకి, నిర్వాహకాధికారులకు గాని అప్పగించక, తమకే నడిపే హక్కు అప్పగించాలని మహాసభ నిర్వాహకులు ముఖ్యమంత్రిని [illegible] అన్నారు.

దేవాదాయ నిధులను దుర్వినియోగం చేయకుండా, కట్టుబాటు చేసేందుకు ఉద్దేశించిన దేవాదాయ, ధర్మాదాయ చట్టాన్ని సవరించడం సాధ్యం కాదని, అందుకు బదులుగా ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారానే కన్యకాపరమేశ్వరి దేవాలయాల నిర్వహణలో వైశ్యులకు అవసరమైన సహాయం చేయగలమని ఆయన చెప్పారు.

[illegible] ముఖ్యమంత్రి [illegible]

1970లో ఈ చట్టం నుంచి కన్యకాపరమేశ్వరి దేవాలయాలను మినహాయించి వాటి నిర్వహణను వైశ్యులకే అప్పగించారని, శ్రీ నరేన్ కాలంలో రద్దయిన ఆ మినహాయింపులను పునరుద్ధరించాలని శ్రీ రోశయ్య తమ ప్రసంగంలో అర్థించారు.

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, వైశ్యులు కన్యకాపరమేశ్వరి దేవాలయా [illegible] మాట్లాడారు. దేవాదాయ శాఖ మంత్రి కమిషనర్ శ్రీ నారాయణచెట్టి స్వాగతం చెప్పారు. శ్రీ దండుంబాల నరసయ్యగుప్త సన్మానపత్రం సమర్పించగా, శ్రీ బ్రహ్మానందం ధన్యవాదం సమర్పించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు ముఖ్యమంత్రిని పూలమాలలతో ముంచెత్తారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య సభకు అధ్యక్షత వహిస్తూ కన్యకాపరమేశ్వరి దేవాలయాలకు ధర్మకర్తల సంఘాలు, కార్యనిర్వాహకాధికారులను నియమించడమున వైశ్యులు నిరుత్సాహం చెంది, ధర్మిష్ఠ చింతన కోల్పోయి, దానధర్మాలకు [illegible] చేశారు.

భావనయ్య, గౌడ్‌ల ఉరిశిక్ష రద్దు దరఖాస్తు: హైకోర్టు విచారణ 30వ తేదీకి వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 9: నక్సలైట్లు భూమయ్య, కిష్టాగౌడ్‌లకు విధించిన ఉరిశిక్ష అమలు కాకుండా ఆపాలని కోరుతూ వారి తరఫున దాఖలయిన పిటీషను విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు ఈ నెల 30 వ తేదీకి వాయిదా వేసింది.

భారతీయ శిక్షాస్మృతి 482వ సెక్షను క్రింద దాఖలయిన ఈ పిటీషన్ హైకోర్టు డివిజన్ బెంచి ముందుకు నేడు పరిశీలనకి వచ్చింది. జ. ఓబుల రెడ్డి [illegible] శ్రీ కొండా మాధవరెడ్డి, శ్రీ ఎస్. మధుసూదనరావు, కేంద్ర ప్రభుత్వం తన సమాధానం దాఖలు చేయటానికి వ్యవధి కోరిన దృష్ట్యా డివిజన్ విచారణ 30 వ తేదీకి వాయిదా వేశారు.

20 వేల విలువైన మత్తుపదార్థం స్వాధీనం

అమృతసర్, జూన్ 9 : భారత, పాకిస్తాన్ సరిహద్దులోని అత్తారి వద్ద మనదేశంలోకి వస్తున్న ఒక బస్సు నుంచి 20 కిలోగ్రాముల మాదకద్రవ్యం (హషీష్) కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రు. 20 వేలు. బస్సు నడుపుతున్న బ్రిటిష్ జాతీయుణ్ణి నిర్బంధించి మిగిలిన వారిని వదిలివేశారు.

చేనేత రంగంలో కంట్రోలు వస్త్రాల ఉత్పత్తి కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 9 : కంట్రోలు వస్త్రాలను చేనేత మగ్గాలపై ఉత్పత్తి చేయించేందుకు కేంద్ర వాణిజ్య శాఖ ప్రయోగాత్మక పథకాలను అమలు జరుప గలదని తెలుస్తున్నది.

ప్రస్తుతం కంట్రోలు వస్త్రాలను మిల్లు రంగానికే పరిమితం చేశారు. చేనేత రంగం కూడా ఇటువంటి వస్త్రాలు తయారీకి అనుమతి ఇవ్వాలని కొంతకాలంగా కోరుతున్నది.

ఈ విజ్ఞప్తిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలపరచింది. అయితే కేంద్ర వాణిజ్య శాఖ మొదట్లో ఈ విజ్ఞప్తి పట్ల సుముఖంగా లేదు. మిల్లులకంటే చేనేత రంగంలో కంట్రోలు వస్త్రాల ఉత్పత్తి ఖర్చు ఎక్కువ అని కేంద్రం భావిస్తున్నది.

బాలకాండం
(శ్రీమద్రామాయణ వచనానువాదం)

31వ సర్గ

ఉద్యమ్య బహు కాకుత్స్థ!
సిద్ధాశ్రమ మహాత్మనః
తత్ర ద్రక్ష్యసి కాకుత్స్థ
యజ్ఞంచ పరమాద్భుతమ్ 11

ఆ ధనుస్సు జనక మంత్రానికి వచ్చినది. ఇప్పుడు జనకునింట పూజా పురస్కారాలందుకుంటూ ఉన్నది. [illegible] చూస్తున్నది. మరి నీవు దానిని చూడవా? అలాగే జనకుడు చేస్తున్న యజ్ఞం కూడా చూడదగ్గది.

తద్ధి యజ్ఞ ఫలం తేన
మైథిలే నోత్తమం ధనుః
యాచితం నరశార్దూల!
సునాభం సర్వదైవతైః 12

ఆ వింటి పిడిమి భాగం చూడముచ్చటగా ఉంటుందిట! దేవతల ప్రార్థన మన్నించి శివుడు సంహారార్థం [illegible] దానిని మిథిలాధిపతికి అనుగ్రహించాడు. ఆ ధనుస్సునేని యజ్ఞ ఫలం అనుకోవాలి.

ఆయాగభూతం నృపతే
ర్యస్య వేశ్మని రాఘవ!
అర్చితం వివిధైర్గంధై
ర్ధూపైశ్చాగరు గంధిభిః 13

యజ్ఞఫలంగా సంప్రాప్తించిన ఆ వింటిని జనకుడు నిత్యమూ వివిధ సుగంధి కుసుమాలతో, ధూపదీపాలతో అర్చిస్తూ ఉంటాడు.

(ఇంతగా ఆ వింటిని వర్ణించడం అదేమిటో చూడాలనే కుతూహలం రాముని కలిగించడానికే అని గ్రహించాలి)

ఏవ ముక్త్వా మునివరం
ప్రస్థానమకరోత్తదా
సర్షిసంఘః సకాకుత్స్థః
ఆమంత్ర్య వనదేవతాః 14

మునులతో సహా విశ్వామిత్రుడు ఆ వనదేవతలను గురించి చెప్పి వన దేవతల అనుమతి పొంది (వెళ్లివస్తామని చెప్పి) రామలక్ష్మణులతో మునులతో బయలు దేరాడు.


స్వస్తి వోస్తు గమిష్యామి
సిద్ధః సిద్ధాశ్రమాదహం
ఉత్తరే జాహ్నవీ తీరే
హిమవంతం శిలోచ్చయమ్ 15

వనదేవతలారా! మీకు శుభమగుగాక! నేను ఇక్కడ చెయ్యదలచిన పనిని సఫలం చేసుకుని యాగసిద్ధిపొందిన సిద్ధాశ్రమం నుంచి గంగానది ఉత్తర తీరాన ఉన్న హిమాలయానికి వెళ్తున్నాను— ఇక ఇక్కడే నా నివాసం—

ఇత్యుక్త్వా మునిశార్దూలః
కౌశికస్స తపోధనః
ఉత్తరాం దిశముద్దిశ్య
ప్రస్థాతు ముపచక్రమే 16

ఇలా వనదేవతలకు చెప్పి విశ్వామిత్ర మునీంద్రుడు ఉత్తర దిశకు వెళ్లడానికి ఉద్యుక్తుడయ్యాడు.

[సశేషం]



జూన్ 10వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం జరుపుతున్న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం

కోస్తా ఆంధ్ర కళా ప్రదర్శనలకు కేంద్రం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం

జాతీయ అంతర్జాతీయ స్థాయి బహుళార్థసాధక విజ్ఞాన నిలయంగా శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం గుంటూరులో వెలయడంతో కోస్తా ఆంధ్ర, విశేషించి గుంటూరు కళారంగంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ బృహత్ వైజ్ఞానిక మందిరానికి ప్రారంభోత్సవం జరపడం, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షతను ఉత్సవ వైభవం పొందడం గుంటూరు మండల చరిత్రలో మరుపురాని సంఘటనగా భావిస్తున్నారు.

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి కంటె హెచ్చు సీట్లతో, మొత్తము 1200 ప్రేక్షక స్థానాలతో 1.70 ఎకరాల ప్రాంతంలో అటు అరుబయలు, ఇటు సుందర నిర్మాణంతో గుంటూరు పట్టణం నడిబొడ్డున హిందూ కళాశాల ఎదుటనిర్మించబడిన ఈ కళల శాలలో సంగీత నాట్య నాటకాల ప్రదర్శనకు, సినిమా ప్రదర్శనకు వసతులు వుండడమే కాక జాతీయ అంతర్జాతీయ స్థాయిసభలు, సదస్సులు సయితం నిర్వహించడానికి సదుపాయాలు వున్నవి. అటు శబ్దతరంగాలను, ఇటు కాంతి కిరణాలను అదుపులో పెట్టి ప్రదర్శనల రక్తికి దోహదమిచ్చేఅధునాతన యంత్ర ఏర్పాట్లు రంగస్థలిని అలంకరించడం ఒక విశేషంగా చెప్పబడుతున్నది.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షుడుగాను, శ్రీ పి. వి. జె. రాజు కార్యదర్శిగాను. గుంటూరు మునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ లుంకు మరెంతో సహాయపడింది. పట్టణపెద్దలు ప్రముఖులు, వాణిజ్య సంస్థలవారు, ఇతర ఉదారశీలురు ఉదారంగా విరాళాలిచ్చారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి

శ్రీ బి. నారయ్య సంయుక్త కార్యదర్శి కోశాధికారిగాను, శ్రీ ఎం. నరసింగరావు ఆయుడిట్ అధికారిగాను ఉన్న టాగూర్ మెమోరియల్ ట్రస్టు అంతకు ముందు కార్యకర్తల ఆశయాలను ద్విగుణీకృతంగా ఫలింపచేసే లక్ష్యంలో కృషి చేసినందువల్ల ఈ తొమ్మిది లక్షల నిర్మాణం ఇప్పటికే ఇంత సుందరతరంగా తయారైంది. ఇంకొక 116 వేల రూపాయల ఖర్చుతో సమస్తమైన సదుపాయాలతో సర్వ సమగ్ర వైజ్ఞానిక కళానిలయంగా ఇది అతి కాలంలోనే సిద్ధం కాబోతున్నది. ఈ కృషికి మూలస్తంభ మనదగిన వ్యక్తి నిర్మాణశిల్పి, సారథి ఇంజనీర్ శ్రీ ఎమ్. రాఘవయ్య.

1969 సెప్టెంబర్ ఎనిమిదవతేదీన ఈ మందిరానికి శంకుస్థాపన జరిగింది. 1970 నిర్మాణం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం 1.75 లక్షల రూపా

90 అడుగుల పొడవు, 75 అడుగుల వెడల్పు, స్టేజి చేరేసరికి 54 అడుగుల అర్ధకొంతరలో ఏర్పడిన ఆడిటోరియంలో స్టేజి 45 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు అమరింది. స్త్రీలకు, పురుషులకు వేరేగా అలంకార విభాగాలు (గ్రీన్‌రూములు) వుండడం గమనించదగింది. బాల్కనీ, ప్రక్క లోపలు,నెడల్పు మెట్లు ఈ మందిరానికి విశాలశోభకు కారణమయ్యాయి.

వృత్తి కళాకారుల (ప్రొఫెషనల్స్) ప్రదర్శనలకు ఈ మందిరం న్యాయమైన రేట్లకు, వ్యాపారసంస్థల సభలకు అతి సరసమైన రేట్లకు ఈ థియేటర్ అద్దెకు యివ్వబడుతుందని, ఔత్సాహిక సమాజాలకు ఉచితంగానే ఈ థియేటర్ యివ్వబడుతుందని టాగూర్ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడుగా శ్రీ కె. చంద్రయ్య చేసిన ప్రకటన జాతీయ అంతర్జాతీయ రంగాలను ఈ వరకే ప్రభావితం చేసిన ఆంధ్ర నాటక నాట్య సంగీత కళల పునరుజ్జీవనకు దోహదమివ్వ గలదని వర్తమాన ఔత్సాహిక యువకళాకారులు అంటున్నారు.

విద్యార్థులకు అన్యాయం కాదు

అయ్యా, ఈరోజు అనగా 6—6—75 దినపత్రికలో "స్పాటు వాల్యుయేషను" వలన విద్యార్థులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యాన్ని గుంటూరు పాఠకులొకరు వ్యక్తపరచారు. కాని వారు విషయాన్ని పూర్తిగా అవగతం చేసుకోకుండా లేఖ వ్రాశారనిపిస్తోంది.

గుంటూరు పాఠకులు 5 గంటలలో ఒక గంట కాఫీ, విశ్రాంతులకు పోతే 4 గంటలలో 35 పేపర్లు దిద్దడం అన్యాయం అన్నారు. కాని యిది విషయం తెలుసుకోకుండా వ్రాయడమే. మొత్తం 5 గంటలూ పేపర్లు దిద్దడానికే వినియోగించాలి. మధ్యలో విశ్రాంతి వరిసినపుడు మాత్రమే. అదీ అక్కర లేదనుకొంటే. కాఫీ టీలు గదులలోనికే 'విద్యార్థులు' తెప్పించుకొనే ఏర్పాటుంది. పోస్టు వారి ప్రొఫెసర్లు పేపర్లు మున్పదిగాని వారు రాసినట్లు రోజుకు, ముప్పది దిద్దుతాడు. అని ఒకేసారి యివ్వరు. మొదటి దఫా పదిహేను యిచ్చి అవి తృప్తికరంగా దిద్దబడిన తరువాతనే రెండవ దఫా పేపర్లు యిస్తారు. ఒకవేళ తొందరపాటుగా దిద్దినా పైన పర్యవేక్షకులు ఉండనే వుంటారు. జాప్యతా రహితంగా పేపర్లు దిద్దేవారు ఎలాగయినా, ఎప్పుడయినా వుండనే ఉంటారు. లక్ష్మీ వాటికి తావు లేకుండానే స్పాటు వాల్యుయేషను పద్ధతిని ఏర్పరచి, పైగా కోడ్‌నంబరు పద్ధతిని గూడ ప్రవేశపెట్టారు.

మచంద్ర, ప్రధానాంధ్రోపన్యాసకులు, శ్రీబంసిద్ధారెడ్డి డిగ్రీ జ్యోతి కళాశాల, ఖమ్మం, ఆంధ్రప్రదేశ్.

ఉస్మానియా పరీక్షలు

అయ్యా, నేటి మన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలరుగారు పరీక్షల విధానంలో తీసుకుంటున్న చేసికోబోతున్న మార్పులు చాలా హర్షించదగినవి. ఈ నెల 26 తేదీ నుంచి ప్రారంభం అయిన డిగ్రీ పార్టు I పరీక్షలను నెలరోజుల హృదయపూర్వకంగా బహిష్కరించారో శ్రీ రెడ్డిగారు విచారించాల్సి వుంది.

అంగబలం, అర్థబలం, [illegible] ఆవరణ దాటిన తర్వాత పోలీసు రక్షణలేని అనేకమంది విద్యార్థులు లోటువిద్యార్థుల పటుబలానికి భయపడి పరీక్షలను బహిష్కరించారు.

పోస్టుగ్రాడ్యుయేటు మాదిరిగా మా అండర్ గ్రాడ్యుయేట్సు కూడా పరీక్షల కేంద్రీకరణ చేసినచో పరీక్షల బహిష్కరణ జరిగేది కాదేమో. చదువుకున్న విద్యార్థి ఎంతదూరమైనా పోయి పరీక్షల వ్రాసి ఉత్తీర్ణుడయ్యేడు. ప్రతి కాలేజీలో పరీక్షా కేంద్రముండుటవలన లోటి విద్యార్థుల పటుబలానికి అంగబలం లేనివారు దాసులైనారు. ఇలా పరీక్షలను బహిష్కరించిన వారికి సప్లిమెంటరీ అవకాశం లేనందున విద్యార్థులకు చాలాకష్టం, నష్టం కలిగే అవకాశాలున్నాయి.

కావున దయచేసి వైస్ ఛాన్సలర్‌గారు

లేఖలు

ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి పరీక్షలను బహిష్కరించిన వారికి జిల్లా ప్రధాన కేంద్రంలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇష్టమయితే వారిని పరీక్షలను వ్రాయనివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లు వీలుకాని పక్షంలో కనీసం సప్లిమెంటరీ పరీక్షలకైనా మళ్లీ పరీక్ష రుసుము చెల్లించకుండానే కూర్చునే అవకాశం కల్పించవలసిందిగా వేడుకుంటున్నాను

ప్రభాకర్‌రావు పసకంటి, బి. ఏ.ద్వితీయ చెన్నూరు— 504201.

సానుభూతి కావాలి

అయ్యా, ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులయిన శ్రీ గుర్నామ్‌సింగ్ రెడ్డిగారు ప్రపంచంమరో నుంచి యూనివర్సిటీలో ఒకటిగా తీసుకురావాలనే ఆశయం, తీసుకునే చర్యలు నిజం చెప్పొద్దూ—సూపర్బ్

గత మాసంలో నిర్వహించబడిన డిగ్రీ పార్ట్—1 పరీక్షల నిర్వహణలోనే ఆవిని ప్రతిభ బయట పడింది. అంత ప్రతిభ [illegible] విద్యార్థులు [illegible] విద్యార్థులు మాటా పెట్టలేకపోయారు. కారణం—ఎవ ఐదు సంవత్సరములుగా ఒక పద్ధతికి అలవాటుపడ్డ విద్యార్థులు ఒకేసారి యింత పెద్దమార్పు వచ్చేసరికి తట్టుకోలేక పోయారు.

ఇప్పుడు మూడు గంటల సమయంలో ఒకగంట ఈ చెకింగ్‌కే పోయింది.

మొదట 'ఇన్‌విజిలేటర్'లు చెక్ చేయడం, తరువాత 'ఫ్లైయింగ్' స్క్వాడ్, ఆ తరువాత యూనివర్సిటీనుండి వచ్చిన ప్రొఫెసర్లు, ఈ విధంగా గడియ కొకసారి చెక్ చేస్తుంటే విద్యార్థులు సమయాన్నే కాకుండా, ప్రశాంతమాడ్, ఆత్మాభిమానాన్ని బలవంతంగా చంపుకోవలసిన అగత్యం ఏర్పడింది.

కాబట్టి, ఈ సారికి పేపర్లు దిద్దేటప్పుడయినా సానుభూతి చూపించాలని అధికారులని ప్రార్థిస్తున్నాను.

ఎస్. ఎ. మురళీధర్, ఎస్. ఆర్. టి. 301, సనత్‌నగర్, హైదరాబాద్—18.

—:o:—

వెండి, బంగారం ధరలు

—జూన్ 9:

బొంబాయి మార్కెట్:

వెండి రెడీ	రు.	1095.00
బంగారం	రు.	548.00

కలకత్తా మార్కెట్

వెండి రెడీ	రు.	1070.00

హైదరాబాద్ మార్కెట్

వెండి 1 కిలో	రు.	1070.00
„ 10 గ్రాములు	రు.	11.00
బంగారం 1 తులం	రు.	624.00

మారనిది - సంఘమా ? స్త్రీ యా ?

"ఏనాటినుంచో అస్తవ్యస్తం మీ ఆడవాళ్ల గోల. సంఘం మారలేదంటూ— సంఘం ఎప్పుడో మారింది. మీ ఆడవాళ్లే మారరు నాయనా" అంటూ మండిపడ్డాడో పెద్దమనిషి. "అయితే మీ సంఘం ఏదో చూపెట్టండి! నిజానికి ఆడవాళ్లే మారేరు. సంఘమే మారనిది" అన్నాను. "అయితే మీరే సంఘంలో మనుషులు కాదన్నమాట!" వ్యంగ్యం ఒలికి పోశారు. 'చిత్తం తమరలా మమ్మల్ని చూస్తే కదా!' అన్నాను. నేనన్నది ఒట్టు మండి అన్నా, దాన్లో నిజం లేకపోలేదు. ఈ సంఘంలో మీరే చూడండి. కాస్త నిశిత దృష్టిలో పరిశీలిస్తే, ఆడపిల్లల పెంపకం ఎంత పక్షపాత బుద్ధితో జరుగుతూ ఉంటుందో. కొడుకులతో సమానంగా సమ దృష్టితో కూతురిని తల్లే పెంచదు. ఇంక మగవాడేం పెంచుతాడు?! ఈ తేడాకి కారణాలు అనేకం కావచ్చు. స్త్రీ—పురుష విలువలు నిర్ణయించే అతి సనాతన దృక్పథం, ఒకరాగే ఉండడం వల్ల కుటుంబం అందులో పురుషుల అధికారం, దానికి నాంది ఆర్థికంగా పురుషుడే సంపాదనాపరుడనిగా గుర్తించబడ్డం, అస్తి ముక్కలు కాకుండా ఉండడం కోసం ఉండే ఐక్య కుటుంబాల

ఇదినారోధ్యకథం
కె. రామలక్ష్మి

[illegible] కదా అనే చిన్న చూపుతో తల్లి, తల్లితో పాటు ఇంటిల్లిపాదీ చూసే పద్ధతి— స్త్రీ మారినా సంఘం మారలేకపోవడానికి కొన్ని విచిత్రాలు. అయినా, మన దేశం అనాది నుంచీ ఘనమైనదీ, ఐశ్వర్యవంతమూ అయిన దేశం. అందుకే కదా కొల్లగొట్టారు విదేశీయులు? కాని మనందరికీ ఎప్పుడూ [illegible] చాటుకున్నట్లు— మా ఆడవాళ్లని అందలం ఎక్కించి ఆరాధించారు 'వేదకాలంలో' అంటూ తెగమురిసి పోతామేగాని, ప్రస్తుతం వారి స్థితి గురించి గట్టిగా ఆలోచించం— ఇప్పుడు ఆలోచిస్తున్నారు? ఎందుకు? అంతర్జాతీయ మహిళా సంవత్సరం అన్నారు కనుక! ఆడది అబల అనే నమ్మకంగాని ఇప్పుడామె మేధావిగా, ఇతరత్రా కూడ ఈ మహాసురాలు కాదని కోర్టు కూసినా ఒప్పుకోం. అంతదాకా ఎందుకు? ఎవరెస్ట్ శిఖరాగ్రాన యీ సంవత్సరం ఒక జపాను మహిళ ఏమి దేశపు జెండాను పాతిందండీ! ఎంత గర్వకారణం! అంటే ఆ అంతర్జాతీయ మహిళా సంవత్సరంకదా? మనవాళ్లెవరూ దక్కనిచ్చారు అనేవాడో వీరికి. ఇంతకు మించిన విరాళా వాదం ఎక్కడైనా ఉంటుందా? బి. ఏ. ఎమ్. ఏ. లో అమ్మాయి ప్రథమశ్రేణిలో వచ్చిందంటే ఆనందించడానికి బదులు వాళ్ల కామెంట్, ఎలాగైనా వచ్చేస్తారు! అవునే, "[illegible] కూర్చుని కంటలా [illegible]" అనేస్తారు.... ఒక్క ఆడదానికి [illegible] లోపాన్ని [illegible]

పర్యటన సరిచేసి పరిశీలించి చూడండి. మగవారెంతగా [illegible] దేశం అనాదిగా [illegible] దారులు. మనవారుగూడ [illegible] స్త్రీల హక్కుల పట్ల, అధికార పట్ల అందరికి [illegible] ఈ దేశాన్ని పాలించిన స్త్రీ సంగ్రామంలో ఆత్మార్పణం, అన్ని రంగాలలోనూ కలిసి నైపుణ్యం తరతరాలుగా, ఎన్నింటినో, నమ్మకమైనదిగా, [illegible] ఈ దేశాన్ని [illegible] దేశపు మహిళలే కుటుంబ బాధ్యత [illegible] లేకపోయినట్లయితే ఈ దేశ పరిస్థితే కాదు— భవిష్యత్తు కూడా ఇంక [illegible] ఉండేదేమో స్వతంత్రం వచ్చిన తరువాత [illegible] దేశపు [illegible] ఎంత కలుపుకోలేదు, ఎంత స్వార్థపూరితంగా [illegible] [illegible] ఉంటే [illegible] కుటుంబ చరిత్ర మిగిలేది కాదు!

ఫలం

10—6—1975 మంగళవారం

క్రీ శ. సం. 1897 జ్యేష్ఠ మాసం 20

★ మేషం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమయిన వార్తలు వింటారు.

★ వృషభం:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల సంఘటనలు జరుగుతాయి.

మిథునం:— అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. విలాస వస్తువులు కొంటారు.

★ కర్కాటకం:— బంధువులకు సహాయం చేస్తారు. అధిక వ్యయం జరుగుతుంది.

★ సింహం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ కన్య:— సమానంపై పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. పుణ్య కార్యాలు చేస్తారు.

★ తుల:— మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ వృశ్చికం:— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ ధనుస్సు:— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ మకరం:— మీరు అనుకునేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి.

★ కుంభం:— ముమ్మిందు లాభించేవి వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మీనం:— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

—మహేష్

సంక్షిప్త వార్తలు

మారుటేరు

మారుటేరు పశువుల ఆసుపత్రి ఆవరణలో రైతు మహాసభ శ్రీ కర్రి వెంకటరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సభను గ్రామ సర్పంచ్ డాక్టర్ సి. బి. రెడ్డి ప్రారంభించారు.

క్రిందటి నెల 15న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలనుండి కిసాన్ యాత్రా స్పెషల్ రైతు ప్రతినిధులతో మార్టేరు తరఫున ఢిల్లీ యాత్రకు వెళ్లి 25న తిరిగివచ్చిన శ్రీ ద్వారంపూడి తాతారెడ్డికి సన్మానం జరిగింది. డా. సి. బి. రెడ్డి నూతన వస్త్రములు [illegible] చారు. రైతు సంఘ ప్రతినిధులు 540 మంది ఢిల్లీ వెళ్లి, ప్రధానిని, కొందరు కేంద్ర మంత్రులను కలుసుకుని వినతి పత్రములు యిచ్చినట్లు తాతారెడ్డి చెప్పారు. భూసంస్కరణలందు వ్యావసాయ, స్త్రీ ధనం రక్షించాలని, మైనర్లకు రక్షణ కావాలని పలువురితో చెప్పినట్లు సభలో తెలిపారు.

శ్రీ ఎం. ఎస్. శాస్త్రి కృతజ్ఞతతో సభ ముగిసింది.

నందంపూడి

అమలాపురం సమితి నందంపూడి గ్రామంలో హరిజన ఉత్సవం జరిగింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలెనని బి. డి. ఓ. శ్రీ ఎస్. [illegible] విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వారు కలుగచేస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవలసిందిగా కోరారు.

బాలలను పాఠశాలలకు పంపవలసిందిగా విద్యా విస్తరణాధికారి శ్రీ సి. ఎస్. నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు. ఏ. పి. ఎస్. ఓ. [illegible] శ్రీ జె. [illegible] శ్రీ ఎస్. [illegible] ప్రసంగించారు.

నందంపూడి సర్పంచ్ శ్రీ పి. వెంకటరత్నం అధ్యక్షత వహించారు. పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.

గుజరాత్ ఎన్నికల్లో పోలయిన ఓట్లు 57.90 శాతం

అహ్మదాబాద్, జూన్ 9: గుజరాత్ శాసనసభకు ఎన్నికల్లో నిన్న పోలింగు జరిగిన 95 స్థానాలకు జరిగిన పోలింగులో 57.90 శాతం మంది వోటు హక్కు వినియోగించుకున్నట్లు నేటి మధ్యాహ్నం ఇక్కడకు అందిన తుది లధికారిక సమాచార లెక్కల వల్ల తెలుస్తున్నది.

1972లో మొత్తము 168 స్థానాలకు 58.42 శాతం వోట్లు పోలయినాయి. 1962 ఎన్నికల్లో 57.97 శాతం వోట్లు పోలయినాయి.

1967 ఎన్నికల్లో మాత్రం 63.70 శాతం. వోట్లు [illegible]

[illegible] నిన్న 95 నియోజక వర్గాల్లో జరిగిన పోలింగులో [illegible] నియోజకవర్గంలో 79.6 శాతం వోట్లు పోలు కాగా, జమ్నాగర్ గ్రామీణ ప్రాంతం నియోజకవర్గంలో 26.59 వోట్లు పోలయ్యాయి.

నేటి ఉదయం 9 గంటలకు 93 నియోజకవర్గాలలో పోలింగు లెక్కలు లభ్యమయినాయి. [illegible] రెండు నియోజకవర్గాల లెక్కలు అందడంలో ఆలస్యమయింది.

విజయవాడలో కాంగ్రెస్ శిక్షణ శిబిరం

విజయవాడ, జూన్ 9: విజయవాడ సిటీ కాంగ్రెసు అధ్వర్యాన జూలై 4న కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం నిర్వహించవలెనని నిర్ణయం జరిగినట్లు అధ్యక్షులు శ్రీ [illegible] (ఎం.ఎల్.ఏ) ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు దీనిని ప్రారంభిస్తారు. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ [illegible] అధ్యక్షత వహిస్తారు. [illegible] ఈ శిబిరం నిర్వహించాలని సిటీ కాంగ్రెసు కమిటీ తీర్మానించింది.

ఈజిప్టుతో తాత్కాలిక శాంతి ఒప్పందం: ఇజ్రేల్ సంసిద్ధత

జెరూసలెం, జూన్ 9: [illegible] తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకొనేదానికి కృషి చేయాలని ఇజ్రేలీ మంత్రివర్గం నిర్ణయించింది.

[illegible] స్థాయిలో రాయితీలు ఇస్తే, ఇజ్రేల్ కూడా అందుకు అనుగుణంగా రాయితీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ తో చెప్పవలసిందిగా ప్రధాని రబీను మంత్రివర్గం [illegible].

అమెరికా ద్వారా ఈజిప్టుతో తాత్కాలిక శాంతి ఒప్పందానికి ప్రయత్నించే [illegible] మంత్రివర్గం భావించింది.

[illegible] అమెరికా రక్షణ [illegible] ద్వారా ఒప్పందం కుదిరితే దాను అంగీకరిస్తామని కూడా ఇజ్రేలీ నాయకులు పేర్కొన్నారు.

సభవార్త

ఆంధ్రప్రదేశ్ [illegible] 30—5—75 [illegible] 57/75 నెంబరు [illegible] హైదరాబాదులో [illegible]

[illegible], ఆంధ్రప్రదేశ్ [illegible], తేది 3.6.75

ప్రకటన

[illegible] మహిళాసమాజం. శ్రీరాంపురం, [illegible] జిల్లా. [illegible] 1975—76 సం. ప్రారంభమగుచున్నది. 18—28 సం.ల వయసువారు, పరిత్యక్తలకు ప్రాధాన్యత యివ్వబడును. [illegible] 8వ తరగతి చదివి ఉండవలెను. ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తు [illegible] తేది సర్టిఫికెట్లతో జూన్ 15—6—1975 ఆదివారము సా. [illegible] గంటలకు [illegible] గాంధీ హోరియంటల్ మహిళా కళాశాల (దంటలూరి నారాయణరాజు కొట్లవద్ద) వద్ద జరుగు ఇంట ర్వ్యూకు హాజరుకావలెను. ఉచిత విద్యా, భోజన వసతులు కలవు. ఈ [illegible] హోరియంటల్ కళాశాలలో చేర్చుకొనబడుదురు.

శ్రీమతి [illegible], ప్రెసిడెంటు. [illegible], 7—6—75.

మళ్ళీ చమురు ధరలు పెంచే అవకాశం: ఇరాన్ సూచన

లిబ్రావిల్ (గబన్), జూన్ 9: పాశ్చాత్య దేశాలలో ద్రవ్యోల్బణం ఏర్పడిందని, దాని ఫలితంగా తాము నష్టపోతున్న కొనుగోలు శక్తిని భర్తీ చేసుకోడానికి చమురు ధరలను పెంచడం అనివార్యమైనదని ఇరాన్ ప్రకటించింది.

ఇరాన్ సెంట్రల్ బ్యాంకు గవర్నర్ మహమ్మద్ ఎగానే నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, వచ్చే అక్టోబరు లోగా చమురు ధరలను మళ్ళీ పెంచబోవచ్చని తెలిపారు.

గబన్ రాజధాని లిబ్రావిల్ లో నేటి నుంచి చమురు ఎగుమతి దేశాలమంత్రుల సమావేశం ప్రారంభమవుతున్నది.

చమురు ధరల సమస్యపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు.

పశ్చిమ దేశాలలో ద్రవ్యోల్బణం ఫలితంగా చమురు ఎగుమతి దేశాల కొనుగోలు శక్తిలో నష్టం 35 శాతం మేరకు పెరగవచ్చునని ఈ పరిస్థితి కొనసాగరాదని తాము గట్టిగా అభిప్రాయపడుతున్నామని శ్రీ ఎగానే పేర్కొన్నారు.

పాశ్చాత్య దేశాల ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాము ఇబ్బందులకు గురి కావాలనడంలో అర్థం లేదన్నాడు.

అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ సూచించిన రేట్లు తమకు అంగీకారంగా లేవని శ్రీ ఎగానే స్పష్టం చేశారు.

చమురు ధరలను అమెరికన్ డాలర్ రేటుతో ముడిపెట్టే పద్ధతికి స్వస్తి చెప్పాలని కూడా తాము భావిస్తున్నామని ఆయన తెలిపారు.

పి. వి. రాకపట్ల కేరళ కాంగ్రెస్ అధ్యక్షుని హర్షం

[illegible], జూన్ 9: పార్టీ వ్యవహారాలు పరిశీలించేందుకు ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రానికి రావడంపట్ల కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. [illegible] పాటిల్ హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ నరసింహారావు కేరళ పర్యటనను గురించి తాము పత్రికలలో వార్తలు చూసి మాత్రమే తెలుసుకున్నానని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ కార్యకలాపాల నిర్వహణ తీరు పట్ల అధిష్టానవర్గానికి 'సదభిప్రాయం' కలదని ఆయన అన్నారు. రాష్ట్ర సమస్యల విషయంలో అనవసరంగా అధిష్టానవర్గానికి భారం కలిగించకుండా ప్రతి రాష్ట్రం కృషి చేయాలన్న అభిప్రాయం కూడా ఆయన వ్యక్తం చేశారు.

వేదాధ్యయనానికి ప్రభుత్వ గ్రాంటుల కొనసాగింపు: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9: సంస్కృతం, వేదాధ్యయనానికి ప్రభుత్వం యిచ్చే గ్రాంటులను ఎంత మాత్రం నిలిపి వేయదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం ఇక్కడ హామీ యిచ్చారు.

అష్టాధ్యాయి సరళ తమ సంస్కృత ప్రచార సమితి నెలకొల్పుతున్న పాణిని సంస్కృత పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాల భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తూ, ఈనాడి వేదాధ్యయనం చేసే వారికి ఉపకార వేతనాల క్రింద రు. 3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

తండ్రి వద్ద కుమారుడు వేదాధ్యయనం చేసినాసరే రు. 100 వంతున ఉపకార వేతనం ఇస్తున్నట్లు శ్రీ వెంగళరావు తెలిపారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ, భవన నిర్మాణానికి నిర్వాహకులు నిధులు వసూలు చేస్తే, ప్రభుత్వం అందుకు సరిసమానమైన గ్రాంటు ఇవ్వగలదని అన్నారు.

సంస్కృతం, వేదాధ్యయనాలను ప్రోత్సహించడం ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు.

సంస్కృతం, వేదాధ్యయనాలకు ప్రభుత్వం ఎంతగానో నిధులు ఇస్తున్నదని, అవి సద్వినియోగం అవుతున్నాయో లేదో తెలియదని, అయినప్పటికీ ఆ గ్రాంటులను ఆపబోమని ముఖ్యమంత్రి అన్నారు.

దిల్ కుష్ నగర్ బస్ డిపో సమీపంలో నెలకొల్పుతున్న సంస్కృత పోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సభకు అధ్యక్షత వహించిన దేవిదాయమంత్రి శ్రీ నరసారెడ్డి ప్రసంగిస్తూ, అష్టాధ్యాయి సరళ తమ సంస్కృత ప్రచార సమితి జంట నగరాలలో సంస్కృత భాషా బోధనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కళాశాల భవన నిర్మాణానికి కూడా ప్రభుత్వం తోడ్పడుతుందని, ప్రజలు కూడా ఈ సమితికి సహాయ సహకారాలను అందివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమితి గౌరవ కార్యదర్శి శ్రీ దండి నరసింహ నివేదిక సమర్పిస్తూ, సరళ తమ సంస్కృత ప్రచార సమితి జంటనగరాలలో 4500 మందికి సరళ సంస్కృత బోధన జరిపిందని అన్నారు. ఇందుకు ఏడు కేంద్రాలు నిర్వహించబడినవని ఆయన చెప్పారు.

పండిత ధర్మానందశాస్త్రి ప్రసంగిస్తూ, ఈ పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలలో మత, కుల, వర్గ బేధము లేకుండ అందరికీ సంస్కృత భాషా బోధన జరుపబడుతుందని తెలిపారు.

శ్రీ మదన్ మోహన్ విద్యాసాగర్, పండిత రుద్రదేవిశాస్త్రి ప్రసంగించారు.

పరిశ్రమల్లో ఉత్పాదకశక్తి పూర్తి వినియోగం: మంత్రి బసిరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 9: రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ పరిశ్రమలలో ఉత్పాదకశక్తి పూర్తిగా వినియోగపడేటట్లు కృషి చేయాలని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు కోరారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ అధికారుల రెండు రోజుల సమావేశాన్ని మంత్రి ప్రారంభిస్తూ మన రాష్ట్రంలో సహజసంపద పుష్కలంగా ఉన్నదనీ, నిపుణులయిన పనివారున్నారనీ, మనం కష్టపడి పనిచేస్తే ఫలితం సాధించగలమనీ అన్నారు.

1974—75లో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకై కేంద్రం నుండి 118 లక్షల రూపాయల సబ్సిడీ అందిందనీ, పారిశ్రామికీకరణ కార్యక్రమాన్ని అమలు జరిపే ప్రధాన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటనీ మంత్రి అన్నారు.

విజయవాడ, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నెల 16 వ తేదీన ఇక్కడ సమావేశమై చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చిస్తుందని చేనేత పారిశ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య (ఎం.ఎల్.సి.) తెలియజేస్తున్నారు.

విజయవాడ మున్సిపాలిటీ ఆధ్వర్యాన మహిళా ఉత్సవాలు

విజయవాడ, జూన్ 9: 1975 సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా పరిగణిస్తూ మహిళల సర్వతోముఖాభివృద్ధికి కృషి సాగించాలని నిర్ణయించిన సందర్భంగా విజయవాడలో మునిసిపాలిటీ ఆధ్వర్యాన జూన్ 19 నుండి 22 వరకు నాలుగు రోజులపాటు మహిళా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహింపబడతాయి. 19 ఉదయం 10 గం. నుండి 11.30 వరకు పాదర్తి సుందరమ్మ మున్సిపల్ బాలికా హైస్కూలులో వ్యాసరచన పోటీ 16 సం.లుదాటిన స్త్రీలు పాల్గొనవచ్చును. "సాంఘిక సంస్కరణలో సాంఘిక కార్యకలాపాలతో భారత మహిళ పాత్ర" అన్నది వ్యాసరచన. 19 సాయంత్రం 4 గంటలకు మునిసిపల్ స్టేడియంలో చేతిపనులదుస్తుల ప్రదర్శనకు ప్రారంభోత్సవం. ఇది 22వరకు ఉంటుంది. బాలికలు స్త్రీలు, స్వయంగా తయారు చేసిన చిత్రలేఖనము, ఉల్లికలు, కుట్లునసులు, మొదలయినవి ఇందులో ప్రదర్శించవచ్చు. 16, 17 తేదీలలోగా సిటీని స్టేడియంలో అందజేయాలి. 19 సాయంత్రం 5 గం. లకు మున్సిపల్ స్టేడియంలో జానపద గేయాలు పోటీ, 20 తేదీ ఉదయం 9 గం. నుండి 1 గం. వరకు లలిత సంగీతం తెలుగు శాస్త్రీయ సంగీత పోటీలు. 21 సాయంత్రం 6 నుండి రాత్రి 10వరకు కూచిపూడి భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శన, పోటీలో పాల్గొన దలచిన బాలికలు స్త్రీలు 12 లోగా శ్రీమతి కోకా రత్నమాల (విజయవాడ)కి తెలుపుకోవచ్చు. 20 సాయంత్రం 3 నుండి 7 వరకు శిశు ప్రదర్శన 21 ఉదయం 10 నుండి 1 వరకు వక్తృత్వ పోటీలు. చర్చనీయాంశం "దేశంలో స్త్రీల సమస్యలు నాడు నేడు." 22 సాయంత్రం 6 గం.లకు పై పోటీలలో గెలుపొందిన కార్యక్రమముల ప్రదర్శనలు నాటికలు, బుర్రకథలు, బహుమతి ప్రదానం మొదలైన కార్యక్రమాలు ఉంటాయి.

చిలకలూరిపేట మునిసిపాలిటి

టెండరు నోటీసు

చిలకలూరిపేట, ఏరియాలోనున్న రోడ్లకు తారురోడ్లు వేయుటకు రూ 46,000/— విలువగల ఎస్టిమేట్లకు చిలకలూరిపేట కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే తేది 27—6—75న సాయంకాలము 4—00 గంటలకు మునిసిపల్ రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించి, అదేరోజు 4—30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు ఒకటికి రూ 5 చెల్లించి పొందవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పని వేళల యందు మునిసిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వద్ద [illegible] వచ్చును.

(సం) బి శ్రీనాథరావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
చిలకలూరిపేట మునిసిపాలిటి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్

"(50)"

From STU స్కీం నెం. 3/75

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదుపుగాను సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము—మార్గమునకు సంబంధించిన షెడ్యూలు—1లో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్సుపోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయములో నున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు 2లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు—I

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము కమార్గము— హైదరాబాద్ — మద్రాస్

షెడ్యూలు II

1. మార్గం, బయలుదేరుస్థలం, గమ్యం, స్థానం మార్గంలోని ముఖ్య స్టేషనులు మార్గం దూరం — హైదరాబాద్ — మద్రాసు వయా కర్నూలు, నంద్యాల, కడప రాజంపేట కోడూరు, రేణిగుంట, పుత్తూరు, నాగలాపురం [illegible], [illegible] మరియు రెడ్ హిల్స్. (673 కి. మీ.)
2. ప్రాంతము మార్గముల పేరు, బయలుదేర స్థలము, గమ్యస్థానము, మరియు మార్గ మధ్య [illegible] — —
3. [illegible] — మఫిసియల్ సర్వీసు—సే [illegible]
4. [illegible]
   - (ఎ) [illegible] 8—
   - (బి) [illegible] 2
   - (సి) [illegible] సెలూన్
   - (డి) [illegible] 44మంది60 సీటింగ్ కెపాసిటీ.
5. [illegible] బస్సుల సంఖ్య—4. [illegible]—1
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible]
11. రాష్ట్ర రవాణా సంస్థ [illegible]

(సం) [illegible],
[illegible] ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణాసంస్థ)

[illegible]: హైదరాబాదు
హైదరాబాద్—20.
17—5—1975.

[illegible]:
1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]

ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ఉద్యమాలను సమైక్యంగా ఎదుర్కొనాలి: కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీ బసవరాజు ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

తెనాలి, జూన్ 9: ప్రపంచ ప్రజాస్వామ్య శక్తులు ఏకమై జె. పి. ఉద్యమాల వంటి ఉద్యమాలవల్ల ప్రజాస్వామ్యానికి ఏర్పడిన విపత్తును ఎదుర్కొనాలని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులు శ్రీ వల్లూరి బసవరాజు నేడిక్కడ వక్కాణించారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరం సందర్భంగా ఉదయం వి. ఎస్. ఆర్. కళాశాలలో జరిగిన ప్రతినిధుల సభలో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెసుకు నిర్దిష్టమైన కార్యక్రమం లేదని గాలిపటంలా ఏ గాలికి, ఆ వాటు చొప్పున పోతున్నదని ప్రతిపక్షాలవారు చేస్తున్న ప్రచారాన్ని నమ్మ వేయడం అవసరమన్నారు.

నిజామాబాద్, వరంగల్, విశాఖజిల్లాలలో జరిగిన అనంతరం, గుంటూరు జిల్లాలో జరుగుతున్న ఈ శిబిరం కాంగ్రెస్ కార్యకర్తలకు స్పష్టమైన కార్యక్రమం ఇచ్చి నిస్పృహ నుంచి, నిరుత్సాహంనుంచి ఉత్తేజించి ప్రోత్సాహంతో కార్యకర్తలను ముందుకునెట్టే మార్గం చూపగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

1967లో ఐక్యరాజ్యసమితి సేకరించిన వివరాలుబట్టి ప్రపంచంలోని 135దేశాలలో 33 దేశాలలో మాత్రమే ప్రతిపక్షంగుర్తించబడిన ప్రజాస్వామిక వ్యవస్థ ఉన్నట్లు వెల్లడి అయిందని, అందులో ఒకటి భారత్ అనిఆయన అన్నారు.

281భాషలు 2 వేలమతాలున్న భారత్ దేశమేకాదు. ఇందువల్ల ఇక్కడ ప్రజాస్వామ్యం పైనే దెబ్బతీసే జె. పి. ఉద్యమం వంటి ఉద్యమాలు అణిచివేయడానికి ప్రతి కాంగ్రెసు ప్రజాస్వామిక కార్యకర్త వీర కార్యకర్త కావాలన్నారు. జె. పి. నారాయణ్ కొంగు పట్టుకొని శ్రీ సంజీవరెడ్డి నడవడాన్ని శ్రీ రాజా విమర్శించారు. దాదాపు 400 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు.

ఈ ఉదయం 9 గంటలకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిరమాచనేని వెంకట నారాయణ పతాకావిష్కరణ జరపడంతో కార్యక్రమం ప్రారంభమైంది.

అనంతరం గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఉప్పల చింతయ్య అధ్యక్షత ప్రతినిధుల సభ జరిగింది. ఆయన ముఖ్య అతిథులకు పరిచయం చేశారు.

శ్రీ వెంకటనారాయణ తమ ప్రసంగంలో 1905 నుండి 1948 వరకు కాంగ్రెస్ [illegible]

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింది స్టీల్ సామగ్రి బటములు సప్లై చేయుటకు తయారు దార్లు / [illegible] నుండి పర్చేస్ ఆఫీసర్ జనరల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్, ముషీరాబాదు, హైదరాబాదు—500020 కు 30—6—1975 వ తేదీ నాటి, అంతకు ముందు గాని చేరునట్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	వివరము	సంవత్సర కాలంలో కావలసిన సుమారు పరిమాణము
1	[illegible] జూనియర్ [illegible] 54″ × 30″ × 30″ స్టీల్ ట్యూబులర్ [illegible]	500 [illegible]
2.	[illegible]	500 [illegible]
3.	[illegible]	300 [illegible]
4.	[illegible] 78″ × 36″ × 19″ స్టీల్ [illegible]	100 [illegible]

[illegible] రు. 5/—లు, [illegible] హైదరాబాదు—500020 [illegible] రు. 2000/—లు [illegible]

[illegible] 1—00 గంట వరకు [illegible] 2—00 గంటలకు [illegible].

ముషీరాబాదు, హైదరాబాదు—500020. | చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (ప్రాజెక్టు విభాగము)

టెండరు నోటీసు నెం. 2/75-76

1) ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు క్రింద నుదహరించిన విధముగా రిజిస్టరు కాంట్రాక్టర్ల వద్ద నుండి, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే, పెళ్ళూరు ఒంగోలులో గల వారి ఆఫీసునందు 10.7.75 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

వ.నెం.	పని పేరము	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8
2(ఎ)	నాగార్జునసాగరు కుడి కాలువ (జవహరు కాలువ) కి.మీ. 141.59 నుండి కి. మీ. 143.20 వరకు. (మై. 88/0 నుండి మై 89/0 వరకు) మట్టి త్రవ్వకపు పని.	లంప్ సమ్ L.S	రూ 22150	రూ. 14760	18 నెలలు	రూ. పై 31.30	1వ తరగతి
(బి)	నాగార్జునసాగర్ కుడి కాలువ (జవహర్ కాలువ) కి.మీ. 143.20 నుండి కి. మీ. 144.81 వరకు (మై. 89/0 నుండి మై. 90/0 వరకు) మట్టి త్రవ్వకపు పని.	లంప్ సమ్	37420	25000	24 నెలలు	31.30	1వ తరగతి
(సి)	నాగార్జునసాగర్ కుడి కాలువ (జవహరు కాలువ) కి. మీ. 146 42 నుండి కి మీ 148.03 వరకు మై. 91/0 నుండి మై. 92/0 వరకు) మట్టి త్రవ్వకపు పని.	లంప్ సమ్	44250	29500	24 నెలలు	31.30	1వ తరగతి
(డి)	నాగార్జునసాగర్ కుడి కాలువ (జవహరు కాలువ) కి.మీ. 148.03 నుండి కి. మీ. 149.44 వరకు మై. 92/0 నుండి మై. 92/7 వరకు) మట్టి త్రవ్వకపు పని.	లంప్ సమ్	32620	21750	21 నెలలు	31.30	1వ తరగతి
(ఇ)	నాగార్జునసాగర్ కుడికాలువ (జవహరు కాలువ) కి. మీ. 149.84 నుండి కి. మీ. 151.25 వరకు (మై. 93/1 నుండి మై. 94/0 వరకు) మట్టి త్రవ్వకపు పని.	లంప్ సమ్	54540	36360	27 నెలలు	31.30	1వ తరగతి
(ఎఫ్)	నాగార్జునసాగర్ కుడి కాలువ (జవహరు కాలువ) కి.మీ. 160.50 నుండి కి. మీ. 161.50 వరకు (మై. 99/6 నుండి మై. 100/3 వరకు) మట్టి త్రవ్వకపు పని.	లంప్ సమ్	15675	10450	15 నెలలు	31.30	2వ తరగతి 1 తరగతి

గమనిక:— నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరుగారి వద్ద రు. 50,000 లంప్ సమ్ డిపాజిట్టు చేసి రిజిస్టరయిన వారు [illegible] పైన నుదహరించిన ధరావతులో 2/3 వ వంతు మాత్రమే చెల్లించవచ్చును.

3. టెండరు ఫారములు ఒక్కొక్క పని సంబంధించిన ఒక్కొక్క సెట్టుకు అమ్మకపు పన్నులోసహా పై నుదహరించిన విధముగా చెల్లించి సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునుండి తేది 30—6—75 నుండి 5—7—75 వరకు ఆఫీసు పని దినములలో ఆఫీసు వేళలందు పొందవచ్చును. టెండరు ఫారములు తేది 5—7—75 సాయంత్రము 5 గంటల తరువాత ఇవ్వబడవు. ఈ పాయ్ [illegible] పరిస్థితులలోను తిరిగి వాపసు యివ్వబడదు.
4. టెండరు ఫారములకు దరఖాస్తులు తేది 26—7—75 లోగా ఆఫీసుకు చేరవలెను.
5. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గుంటూరు—4 వారి పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ లో గాని చెల్లించినదరు క్రాసు చేయబడిన డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారముల కొరకు పంపు దరఖాస్తులో పంపవలెను.
6. టెండరు షెడ్యూలు పోస్టు ద్వారా పంపగోరువారు ఒక్కొక్క పనికి సంబంధించిన సెట్టు ఒకటికి రు. 5లు అదనముగా చెల్లించి [illegible] చేయబడిన డిమాండు డ్రాఫ్టుతో టెండరు షెడ్యూలు కొరకు యిచ్చు అప్లికేషను ఫారముతో పంపవలెను. [illegible] టెండరు షెడ్యూలు సరియయిన కాలములో దరఖాస్తు దారునికి అందని ఎడల డిపార్టుమెంటుకు బాధ్యత [illegible] ఉండదు.
7. [illegible] టెండరునైనను లేక అన్ని టెండర్లను తిరస్కరించు హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరు నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలువారి [illegible] ఉన్నారు.

(సం) వి. వెంకటేశ్వరరావు

[illegible]: పెళ్ళూరు ఒంగోలు
తేది 4—6—75

సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలు పెళ్ళూరు ఒంగోలు



అమ్మాయిల శపథం' చిత్రంపై ప్రత్యేక కార్యక్రమము వివిధభారతిలో 11—6—75 రాత్రి 9-30 గంటలకు వినండి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

పేరు మార్పు

విస్సుగడ్డ జయరామారావు(ఉర్ఫ్ శీరువోలు రామ ... రావు)అనువాడి 40సం.వయస్సుకలిగి 22/23 [illegible] (రాబర్ట్సన్ పేట [illegible]) [illegible] ప్రస్తుతపేరును [illegible] మార్పుకొని వ్యవహరించెదనని అందరికీ తెలియజేయడమైనది. విస్సుగడ్డ జయరామారావు, మచిలీపట్నము, తేది 7—6—75.

విద్యా విషయము

హిందీ శిక్షక్ ప్రశిక్షణ మహా విద్యాలయమ్ ఐతానగరం పేట, తెనాలి

పై విద్యాలయము 1 జూలై 75 నుండి ప్రారంభించబడును. ఈ కోర్సులో చేరుటకు హిందీ ప్రచారసభ హైదరాబాద్‌వారి విద్వాన్‌గాని లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైనవారు అర్హులు. చేరగోరు విద్యార్థులు 25.6.75 లోగా అప్లికేషనులు పంపుకొనవలెను. అప్లికేషన్ ఫారం కొరకు రు. 6 ఎం.ఓ.ద్వారా పంపు సమాప్తింత చిరునామా గల కవరు కూడా పంపవలెను.

ఈడర లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్.

జిల్లాపరిషత్తు :: ఆదిలాబాదు

టెండరు ప్రకటన

నెం. డి/190/75 తేది 3—6—75

ఆదిలాబాద్ నుండి [illegible] రహదారి అభివృద్ధి పని అంచనాలు రు. 100000 గల పని నిమిత్తమై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా పరిషత్తు, ఆదిలాబాదు వారిచే టెండర్లు తేది 25—6—75న స్వీకరించబడును. దరఖాస్తుదారులకు టెండరు నోటీసు 15—6—75 వరకు ఇవ్వబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
జిల్లా పరిషత్తు, ఆదిలాబాదు.

స్థానిక సంస్థల జాతీయ సమాఖ్య ఏర్పాటుకు: పూనా సభలో నిర్ణయం

పూనా, జూన్ 9 : దేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల జాతీయ సమాఖ్యను ఏర్పాటు చేయాలని నిన్న ఇక్కడ ముగిసిన అఖిలభారత స్థానిక స్వపరిపాలనా సంస్థల మహాసభ నిర్ణయించింది.


ఈ సమాఖ్యకు సంబంధించిన నియమావళి ముసాయిదా తయారు చేయడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. పూనా మేయరు శ్రీ భాయ్ వైద్య ఈ సంఘం అధ్యక్షులుగా వుంటారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సూత్రం పట్ల ఈ సభ ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, స్థానిక సంస్థలు సమర్థంగా ప్రజలకు సేవ చేయడానికి వీలుగా వాటిపట్ల తమ విధానాలను సవరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

దేశంలో మొట్టమొదటిసారిగా ఇక్కడ ఏర్పాటైన ఈ సభను మహారాష్ట్ర గవర్నర్ శ్రీ అలియావర్ జంగ్ ప్రారంభోత్సవం చేశారు. పూనా మేయర్ అఖిలభారత మేయర్ల మండలి అధ్యక్షుడు శ్రీ భాయ్ వైద్య సభకు అధ్యక్షత వహించారు.

స్థానిక సంస్థల పాలనను పెద్ద ఎత్తున రద్దు చేస్తూండటం, వాటి [illegible] మనుగడ [illegible] సిద్ధాంతానికి విరుద్ధమేకాక, జాతి ప్రయోజనాలకు హానికరమని కూడా ఈ సభ అభిప్రాయపడింది.

స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికుగాను కేంద్ర [illegible] సంఘం [illegible] రాష్ట్ర ప్రభుత్వాలు [illegible] ఈ సభ కోరింది.



రాష్ట్రాలకు గోధుమలు

న్యూఢిల్లీ, జూన్ 9 : [illegible]

[illegible] 600 [illegible]

[illegible] 82 [illegible] పశ్చిమ బెంగాల్‌కు 79,90 [illegible], అస్సాంకు 40,020 టన్నులు, [illegible] 5730 టన్నులు పంపారు. ఢిల్లీకి 51,460 టన్నులు ఉత్తరప్రదేశ్‌కు 88730 టన్నులు [illegible] జేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు నెం 1/75-76

ఈ దిగువ పేర్కొన్న పనులకు పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి), రైల్వేస్, మునిసిపాలిటీలు, టి.టి.డి., తిరుపతికి చెందిన రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., కడపవారు కోరుతున్నారు. టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే, వారి కార్యాలయంలో 18—6—1975 సా. 3 గంటలవరకు స్వీకరించి అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. టెండరు, షెడ్యూళ్లు ముగింపు తేదీలకు 10 రోజులు ముందు నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., కడప వారి ఆఫీసులో లభించును.

వ. నెం.	పని వివరము	కాంట్రాక్టు విధానము	ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు
			రూ.	రూ.
1.	డీజిల్ వర్క్‌షాపు, కడప వద్ద 250 కె. వి. ఏ. [illegible]	ఎల్. ఎస్.	2850	50
2.	డీజిల్ వర్క్‌షాపు, కడపవద్ద గ్యారేజి I కొరకు మాసనరి పనుల నిర్మాణము.	ఎల్. ఎస్.	5450	50
3.	డీజిల్ వర్క్‌షాప్, కడప వద్ద గ్యారేజి నెం. II కొరకు మాసనరి పనుల నిర్మాణము.	ఎల్. ఎస్.	8575	50
4.	డీజిల్ వర్క్‌షాప్, కడపవద్ద ఆఫీసులు, స్టోర్లు, వార్డులకు మాసనరి పనుల నిర్మాణము.	ఎల్. ఎస్.	22500	50
5.	డీజిల్ వర్క్‌షాప్, కడపవద్ద వాచ్‌అండ్ వార్డు, సైకిల్ షెడ్లు, కాంటీన్ నిర్మాణం.	ఎల్. ఎస్.	2250	50
6.	డీజిల్ వర్క్‌షాప్, కడపవద్ద అనుబంధ కార్యాలయములకు మాసనరి పనుల నిర్మాణం.	ఎల్. ఎస్.	6800	50
7.	డీజిల్ వర్క్‌షాప్, కడపవద్ద [illegible] నిర్మాణం	ఎల్. ఎస్.	3500	50
8.	డీజిల్ వర్క్‌షాప్, కడపవద్ద 10,000 గాలన్ల కెపాసిటీ ఓవర్ హెడ్ టాంకు నిర్మాణము.	ఎల్. ఎస్.	750	10.50
9.	[illegible]	ఎల్. ఎస్.	3000	50
10.	[illegible] వద్ద ప్రస్తుత ఎం. సి.ఆఫీసు [illegible] ఆఫీసు నిర్మించుట.	ఎల్. ఎస్.	1250	50
11.	[illegible] వద్ద గ్యారేజి షెడ్డు కొరకు మాసనరి పనుల నిర్మాణము, పునాదులు.	ఎల్. ఎస్.	5000	50
12.	[illegible] వద్ద బస్ స్టేషన్ — సివిల్ పనులు.	ఎల్. ఎస్.	5000	50
13.	[illegible] వద్ద [illegible]	ఎల్. ఎస్.	1250	25
14.	[illegible] వద్ద డిపో యార్డుకు బి.టి. [illegible] డ్రెస్సింగ్ చేయుట.	ఎల్. ఎస్.	1250	25

రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌తో రిజిస్టరు కానటువంటి కంట్రాక్టర్లు కూడా టెండరు [illegible] పూర్వము [illegible], అనుభవం, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు [illegible], రు. 25 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి, రిజిష్టరు చేయించుకొని టెండర్లు [illegible]. ధరావత్తు డబ్బును బ్యాంకు డ్రాఫ్టు రూపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., కడప వారి పేర్న చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు. ధరావత్తు చెల్లించనిదే టెండర్లు అంగీకరించరు. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను వాయిదా వేయుటకు లేక రద్దు చేయుటకు లేక మార్పు చేయుటకు క్రింది సంతకపుదారునికి హక్కు గలదు. పోస్టు ద్వారా టెండరు షెడ్యూళ్లు పొందదలచిన కంట్రాక్టర్లు పోస్టేజి నిమిత్తము అదనంగా రు. 1—50లు చెల్లించవలెను. పై పనులకు సంబంధించిన డ్రాయింగులు తనిఖీ నిమిత్తము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కడపవారివద్ద లభ్యమగును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., కడప.

తేది 24—5—75

విజయవాడలో ఫెడరల్ బ్యాంకికి ప్రారంభోత్సవం

విజయవాడ, జూన్ 9 : [illegible] రోడ్డులోని "అప్సరటాకీస్" సమీపంలో ఫెడరల్ బ్యాంకి విజయవాడ బ్రాంచికి నేటి ఉదయం శ్రీ నాదెండ్ల భాస్కరరావు [illegible] ప్రారంభోత్సవం చేశారు. బ్యాంకి చైర్మన్ శ్రీ కె. పి. వర్గీస్, స్థానిక బ్రాంచి మేనేజర్ శ్రీ [illegible]ధరన్ అతిథులకు స్వాగతం చెప్పారు.

[illegible] 102 [illegible]

(8వ కాలం తరువాయి)

[illegible]

తైవాన్‌లోని అమెరికన్ దళాల తగ్గింపునకు ఫోర్డ్ చర్యలు

వాషింగ్టన్, జూన్ 9 : [illegible] తైవాన్‌లోని అమెరికన్ సైనిక దళాల సంఖ్యను తగ్గించడానికి ఫోర్డ్ ప్రభుత్వం [illegible] చర్యలు తీసుకుంటున్నది.

తైవాన్‌లో వున్న యుద్ధ విమానాలలో [illegible] అమెరికా [illegible] తెలుస్తున్నది.

సైనిక దళాలలో 30 శాతాన్ని తగ్గించ[illegible] 1,800 [illegible] తైవాన్‌నుంచి తొలగించారు.

తైవాన్‌లోని అమెరికా సేనలను [illegible] అమెరికా ప్రభుత్వం [illegible] నిక్సన్ [illegible] ఫోర్డ్ [illegible]

(మిగతా 6 వ కాలంలో)